:: "శ్రీమద్భగవద్గీత" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన - 05.11.2020 ::

**01.** పల్లవి : అరయ శ్రావణ బహుళాష్టమి చంద్రోదయాన ।
సిరులతోనుదయించే శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

**02.** చరణం : వసుదేవుని పాలిటి వరతపోధనము ।
యెసగి దేవకీదేవి యెదపైసొమ్ము ।
సుసరాన గొల్లెతల సొంపు మంగళ సూత్రము ।
శిశువై వుదయించే శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

**03.** చరణం : నందగోపుడు గన్న నమ్మిన నిధానము ।
పొందగు యశోదకు పూజ దైవము ।
మందల యావులకును మంచి వజ్ర పంజరము ।
చెంది యుదయించినాడు శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

**04.** చరణం : సేవసేసే దాసుల చేతిలోని మాణికము ।
శ్రీ వేంకటాద్రి నేచిన బ్రహ్మము ।
వోవరి నలమేల్మంగ నురముపై బెట్టుకొని ।
చెవదేర నుదయించె శ్రీకృష్ణుడిదివో ॥ ॥ అరయ ॥

\- - -